జోష్ నింపిన 'బిసి ఆత్మగౌరవ సభ'

-మోడీ..మోడీ నినాదాలు..కాషాయ శ్రేణుల సందడి

హైదరాబాద్, నవంబరు 7 ప్రభాతవార్త

కాషాయ శ్రేణుల జయజయ మోడీ ధ్వానులతో ఎల్బీస్టేడియం హోరెత్తింది. మోడీ! మోడీ! నినాదాలు ఒకవైపు..కాషాయ జెండాల రెపరెపలు ఇంకోవైపు ఆ..పరిసరాలను ప్రతిధ్వనింపజేశాయి. మంగళవారం ఎల్బీస్టేడియంలో 'బిసి ఆత్మగౌరవ సభ'లో ప్రధాని మోడీ పాల్గొనడం వల్ల బిజెపి శ్రేణుల్లో ఉత్సహానికి హద్దులేకుండా పోయింది. సభకు వచ్చిన జనప్రవాహంతో అంతా కాషాయమయం అయ్యింది. సభాస్థలికి బిజెపి శ్రేణులు పెద్దఎత్తున చేరుకున్నారు. మోడీ వేదిక మీదకు వచ్చిన సందర్భంలో ఆయన పేరును పలుకుతూ సభా ప్రాంగణాన్ని దద్దరిల్లేలా చేశారు. మోడీ ప్రసంగంలో చేసిన చురకలకు బిజెపి శ్రేణుల నుంచి అపూర్వ స్పందన లభించింది. కెసిఆర్‌పైన వాడిన భాషకు, చేసిన వ్యాఖ్యలకు 'సాలు దొర, ఇక సెలవు దొర" అనే నినాదాలు ఇస్తూ ఇతరుల్లో జోష్ నింపారు.సభ కోసం బిజెపి చేసిన ఏర్పాట్లు, తరలివచ్చిన జనంతో ఎన్నికలకు తాము సిద్ధం అని అధికార పార్టీకి సంకేతాలు పంపినట్లు కనిపించింది. ఇటీవల కాలంలో బిజెపి శ్రేణులను కదిలించిన సభ అంటే దాదాపు ఇదే అని చెప్పాలి.ఈ క్రమంలో ఎల్బీస్టేడియం ఎంట్రీ గేట్‌ల వద్ద జనాలు పెరగడంతో రద్దీ ఏర్పడింది. పాస్‌లు చెక్ చేసి తర్వాతే సెక్యూరిటీ సిబ్బంది వారిని లోపలికి పంపించారు. రాష్ట్ర నలుమూలల నుంచి బిజెపి కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చారు.దూరప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు, రైళ్లలో సిటీకి చేరుకున్నారు. కొందరు బైక్‌లపై భారీ ర్యాలీగా సభా ప్రాంగణానికి వచ్చారు.నియోజకవర్గాలు, మండలాలు, మున్సిపల్ డివిజన్ల,గ్రామాల నుండి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన బస్సులలో కార్యకర్తలు సభాస్థలికి తరలివచ్చారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

ఫిర్యాదులకై టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించాలి

-జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదారాబాద్ నవంబర్ 7(ప్రభాతవార్త) :

శాసన సభ ఎన్నికలు 2023కు సంబంధించి ఫిర్యాదులకై కంట్రోల్ నెం 040 23238545కు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ భారతి హోలికేరి ఆన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, జిల్లా ఎన్నికల అదికారి కలెక్టర్ జిల్లాలో జరగనున్న శాసన సభ ఎన్నికలను సంబంధించిప ఫిర్యాదుల కొరకై జిల్లా సమీకృత జిల్లా కార్యాయాల సముదాయం, కొంగరకలాన్ నందు ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 040 23238545కు ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఈ కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు సిబ్బంది ఆందుబాటులో ఉంటారని, రిజిస్ట్రేషన్ ఏర్పా టు చేసి పిర్యాదులను రికార్డు చేస్తూ నమోదు చేయడం జరుగుతుందన్నారు. జిల్లా ప్రజలు తెలంగాణ శాసన సభ ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులకై ఈ టోల్ ఫ్రీ నెంబర్ సంప్రదించాలని ఆమె తెలిపారు.

మహేశ్వరం టిక్కెట్ ఆశించిన పారిజాత నర్సింహ్మారెడ్డి ఇంటికి కెఎల్ఆర్

-మీకు అన్యాయం జరిగింది మీకు నా అండదండలు ఉంటాయని -ఎఐసిసి పెద్దలతో మాట్లాడి సముచిత స్థానం కల్పిస్తా -కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ముందే హామీ ఇచ్చిన కెఎల్ఆర్

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదరాబాద్ నవంబర్ 7 (ప్రభాతవార్త)

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీలో ప్రతిరోజు ఎదో ఎక సంచనాలకు ప్రతికగా మారుతుంది.మహేశ్వరం నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీలో గృపు రాజకీయాలకు అడ్డగా మారింది, నియోజ కవర్గ పరిధిలోని ప్రాంతాలు, మండలాలుగా పార్టీలో సీనియర్ నాయకులు విడిపోవడంతోపాటు పార్టీలో ఈ స్థానం నుంచి టికేట్ కోసం విశ్వప్రయత్నాలు చేస్తున్న విషయం తెల్సిందే అయితే చివరి క్షణం వరకు కూడా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ టికేట్ బ దంగ్‌పేట మున్సిపల్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహ్మారెడ్డికే దక్కుతుందని అందరు కూడా ప్రచారం చేశారు.చివరివరకు కూడా నువ్వానేనా అన్నట్లుగా సాగిన ఈ టికేట్ కోసం స్థానిక సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందరుకూడా ప్రయత్నించి నిరాశలో ఉన్న సమయంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఉన్న తాండూరు టికేట్ ఖారారు అయిందని అన్ని ఏర్పాట్లు చేసుకుంటున్న కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి (కెఎల్ఆర్) ఒక సారిగా మహేశ్వరంలోకి దిగారు. రా ష్ట్ర కాంగ్రెస్ పార్టీలో చోటు చేసుకున్న సమీకరణలతో తాండూర్ టికేట్ మనోహర్‌రెడ్డికి దక్కడం వెనువెంటనే ఈ స్థానాన్ని అశించి నిరాశలో ఉన్న కెఎల్ఆర్‌కు జిల్లాలో ఎదో ఒక స్థానం కేటాయించాలా, లేకా రానున్న పార్లమెంటు ఎన్నికల్లో చేవేళ్ల నుంచి ఎంపి భరిలోకి దింప

డమా అనే తర్జన భర్జనలు జరుగుతున్న సమయంలో మహేశ్వరం లో కాంగ్రెస్ పార్టీలోని గృపు రాజకీయాలను అసరగా చేసుకున్న కాంగ్రెస్ పార్టీ ఎఐసిసి, రాష్ట్ర టిపిసిసి నాయకులు ఎన్నికలకు నెల కూడా సమయం లేని సమయంలో అఘమేగాల మీదా మహేశ్వరం టికేట్‌ను కెఎల్ఆర్‌కు కేటాయించి మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులో ఒక సారిగా ఆందోళనకు గురిచేసింది. టికేటు రావడంతో ముందుగానే మహేశ్వరం స్థానానికి విముక్తత వ్యక్తము చేసిన కెఎల్ఆర్ తర్వాతా ఎఐసిసి నాయకుల వత్తిడితో రంగంలోకి దిగారు. ఈ స్థానం నుంచి టికేట్ ఆశించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులతో పాటు పారిజాత నర్సింహ్మారెడ్డి సంవత్సరం పొడవున పార్టీ క్యాడర్‌ను కాపుడుతూ టికేట్ తనకే అంటు ప్రచారం నిర్వహించి చివరకు ఒక సారి ఆందోళనతో మానసిక వత్తిడితో తన అనుచరులముందు కన్నీరు మున్నీరుతో ఇంకా పార్టీ హైకమండ్‌తో తనకు న్యాయం జరుగుతుందని అశిస్తువచ్చారు. ఇక నామీనేషన్ల సమయం కూడా ముగుస్తుండడం చివరి సమయంలో కెఎల్ఆర్ తన అనుచరులతో

మంగళవారం మేయర్ పారిజాత ఇంటికి వెళ్లి వారి మద్దతు కావాలని మీకు టికేట్ రాకపోవడంలో తన పాత్ర ఎమి లేదని తాను అశించిన టికెట్ తనకు కూడా దక్కలేదని చివరకు తనను ఇక్కడి నుంచి రంగంలోకి దింపారని కిచ్చనగారి లక్ష్మారెడ్డి చెప ్పడంతోపాటు పారిజాత నర్సింహ్మారెడ్డి కుటుంభానికి పూర్తి అండగా ఉంటు పార్టీలో అమేకు సముచిత స్థానం కల్పించడానికి కృషి చేస్తానని చెప్పి ఆమే ఇంటి దగ్గర భార్య భర్తలను కాంగ్రేస్ పార్టీ శాల్వతో .సత్కరించారు.తనకు పారిజాత చెల్లి లాంటిదని తన విజయంలో ఆమే భాగస్వామిగా పనిచేయాలని ఆయన పిలుపు నిచ్చారు. కాంగ్రేస్ పార్టీ గుర్తుపై గెలిచిన మంత్రి సబితాఇంద్రారెడ్డి ఈ ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఒడించాలని ఆయన మీడియా సమావేశంలో పార్టీ నాయకులు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు టికేట్ అశించిన పారిజాత నర్సింహ్మారెడ్డి ,కెఎల్ఆర్ ఇద్దరు క్యాడర్‌ను ముందుకు ఎలా నడిపిస్తారో వేచిచూదము ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ కాంగ్రేస్ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఏఆర్ఓ

మొయినాబాద్, నవంబర్ 7 ప్రభాతవార్త: ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రాలను అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఏఆర్ఓ,) తహసీల్దార్ కె.గౌతమ్ కుమార్ మంగళవారం పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. హిమాయత్‌నగర్, సురంగల్, శ్రీరామ్‌నగర్, వెంకటాపూర్, చాకలిగూడ, కేతిరెడ్డిపల్లి, ఎత్బార్‌పల్లి, నక్కలపల్లి, తోల్కట్ట, అప్బారెడ్డిగూడ, సజ్జన్‌పల్లి, కనకమామిడి తదితర గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఆయా కేంద్రాల్లోని పాఠశాలల్లో గదుల నిర్వహణ, నెంబరింగ్, మంచినీటి సౌకర్యం,విద్యుత్ సౌకర్యం, ర్యాంప్, టాయిలెట్లు, ఫర్నిచర్ వంటి వాటిని పరిశీలించారు.

దాదాపుగా అన్ని పనులు పూర్తయ్యా యని, పూర్తి కావాల్సిన వాటిని వేగంగా పూర్తి చేయాలని ఆయన బూత్ స్థాయి అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శులు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన అసిస్టెంట్ రిటర్నింగ్ ఆఫీసర్ (ఏఆర్ఓ,), తహసీల్దార్ కె.గౌతమ్ కుమార్

చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థిగా భీంభరత్

-రెండు రోజులుగా సాగిన ఉత్కంఠకు తెర -బిఫాంను రావడంతో ఉపిరి పిల్చుకున్న అనుచరులు -చేవెళ్ల మండల కేంద్రంలో సంబరాల్లో నాయకులు

చేవెళ్ల కాంగ్రేస్ అభ్యర్థి భీంభరత్‌కు బీఫాం రావడంతో చేవెళ్లలో సంబరాలు చేసుకున్న నాయకులు

చేవెళ్ల, నవంబర్ 7, ప్రభాతవార్త

చేవెళ్ళ నియోజకవర్గం కాంగ్రేస్ పార్టీ అభ్యర్థిగా పామోన బీంభరత్‌ను పార్టీ అదిష్టానం గతంలోనే ప్రకటించింది. కాని బీఫాంను మాత్రం ఇవ్వడంలో పార్టీ వర్గాలు అలస్యం చేశాయి. దీంత్ చేవెళ్లలో బీఫాంను భీంభరత్‌కు రావ డంలేదని, అభ్యర్థిని మార్చుతున్నారంటూ సామాజిక మాద్యమాల్లో ప్రచారం సాగింది.దీంతో చేవెళ్ల కాంగ్రేస్ అభ్యర్థి భీంభరత్ అనుచరులు ఆందోళనకు గురయ్యరు. టికెట్ వస్తుందా?రాదా?అన్న కోణంలో చాలా మంది నిరుత్సాహానికి గురైయ్యరు. నియోజకవర్గంలో చేవెళ్ళ కాంగ్రేస్ అభ్యర్థి భీంభరత్‌కు టికెట్ రాదంటా కదా?అంటూ ప్రశ్నలు వర్షం కురిపించారు. గత రెండు రోజులుగా చాలా ఆందోళనకరంగా కార్యకర్తలు నాయకులు ఉన్నారు.మంగళవారం గాంధీభవన్‌లో చేవెళ్ళ కాంగ్రేస్ పార్టీగా భీంభరత్‌కు బీఫాంను ఇవ్వడంతో నాయకులు కార్యకర్తలు ఊపిరిపిల్చుకున్నారు.ఎన్నో ఊహగానాలకు ఆందోళనలకు తెరపడింది. చేవెళ్లలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు ర్యాలీలు తీస్తూ,బాణసంచాలు పెల్చి సంబరాలును ఘనంగా చేసుకున్నారు. చేవెళ్ల టికెట్‌పై నెలకోన్న టెన్షన్ విడింది. అభ్యర్థి భీంభరత్‌ను మార్చుతున్నట్లు వచ్చిన వార్తలకు ఫుల్‌స్టాప్ పడింది. చేవెళ్ళ అభ్యర్థిగా పామోన భీంభరత్‌ను అధిష్టానం ప్రకటించినప్పుడు సాదాసీదాగా కనిపించినవ వాతవరణం ఒక్కసారిగా రామాభాణంలా భీంభరత్ దుసుకుపోతుండటంతో ప్రత్యర్థి పార్టీలు బెంబెలెత్తాయి. భీంభరత్‌కు కాంగ్రేస్ పార్టీ టికెట్‌ను ఇవ్వడంతోనే చేవెళ్ళలో కాంగ్రేస్ పార్టీకి పూర్వవైభవం సంతరించుకోనుందన్న నమ్మకం కల్గింది. ఎన్నికల్లో మొదటిసారిగా నిలబడిన రాజకీయ ఉద్దంగులను ఖంకు తినిపిస్తున్నారు. కాంగ్రేస్ పార్టీకి నాయకులు,కార్యకర్తలు స్వచ్చందంగా భీంభరత్‌ను గెలిపించుకునేందుకు నడుంబిగించారు.భీంభరత్‌పై పలు కెసులున్నాయని, బేదిరింపులకు పాల్పడుతుంటారిన కొందరు టికెట్ అశించి భంగపడిన నాయకులు పిర్యాదులు చేశారన్న వార్తలు గుప్పుమన్నాయి. భీంభరత్ అభ్యర్థిత్వంపై పరిశీనలో ఉందంటూ ప్రచారం సాగింది. ప్రజాస్వామ్యంలో కెసులు లేని నాయకులు లేరని, అరోపణలు చేయడం సహజంగానే కొనసాగుతుంది. అట్టడుగు వర్గాల కుటుంబం నుండి వచ్చిన నాయకుడు, కమ్మి టమెంట్‌తో తన జీవితంను సాగించిన వ్యక్తిగా దళిత వర్గాల్లో మంచి పెరుంది. ప్రజాజీవనంను విడిచి అడవి జీవినం గడిపెందుకు ఎందుకు వెళ్లిందో ఒక్కసారి ఆలోచించాలని మెదావులు సూచిస్తున్నారు. అడవుల్లో ఉండి కూడ సామాన్య జనం కొసం పాటుపడిన నాయకుడు జనంలోకి వ్చి జనం సమస్యలను పరిష్కరించేందుకు వచ్చాడని ప్రతి ఒక్కరు దళిత సంఘాలు స్వాగతం పలుకుతున్నాయి. భీంభరత్‌కు వస్తున్న అదరణను చూసి తట్టుకోలేకనే ఇలా ప్రజలను డైలామాలో పడెటట్లు అసత్యప్రచారాలు చేయడంను తీవ్రంగా ఖండించారు.ఎట్టకెటకు చేవెళ్ళ టికెట్‌ను భీంఫాంను భీంభరత్‌కు ఇవ్వడంతో నాయకులు, కార్యకర్తలు ఊపిరిపిల్చుకున్నారు.

గాంధీభవన్‌లో బీఫాంను చేవెళ్ల కాంగ్రేస్ అభ్యర్థి భీంభరత్‌కు అందిస్తున్న ఏఐసిసి రాష్ట్ర ఇంచార్జి మాణిక్యం ఠాకూర్

మేడ్చల్ బిజెపి అభ్యర్థి ఎంపికపై కొనసాగుతున్న హైడ్రామా?

-నామినేషన్ల గడువు సమీపిస్తున్నా తేలని మేడ్చల్ బిజెపి అభ్యర్థి ఎంపిక -కమలం పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠత

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 7, ప్రభాతవార్త

మేడ్చల్ బిజెపి అభ్యర్థి ఎంపిక విషయంలో ఎన్నడు లేని విధంగ మరింత ఆలస్యం అవుతూ పార్టీలో హైడ్రామా కొనసాగుతుందని చెప్పవచ్చు. నామినేషన్ల స్వీకరణ గడువు సమీపిస్తున్నా మేడ్చల్ బిజెపి అభ్యర్థి ఎంపిక మాత్రం ఆలస్యం అవుతూ ఉండటంతో కమలం పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠత కొనసాగుతుంది. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంకు సంబంధించి బిజెపి నుంచి పోటీకి టికెట్ ఆశిస్తున్న వారిలో మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, బిజెవైఎం రాష్ట్ర అదికార ప్రతినిధి ఎన్.రవీందర్‌గౌడ్‌లు ఉన్నారు. అయితే ఇటీవలనే మేడ్చల్ నియోజకవర్గ నాయకులు నక్క ప్రభాకర్‌గౌడ్ కూడ మేడ్చల్ నుంచి బిజెపి టికెట్ ఆశిస్తున్నట్లు బిజెపి ఓ సీనియర్ నాయకులు తెరమీదకు తీసుకరావటం తీవ్రంగ ప్రయత్నం బిజెపి అధిష్టానం నుంచి చేస్తుండటంతో బిజెపి అభ్యర్థుల ఎంపికలో మేడ్చల్ నియోజకవర్గానికి సంబంధించి మరింత ఆలస్యం అవుతూ వస్తుందని చెప్పవచ్చు. నేడు..రేపు..అంటూ మూడు రోజుల నుంచి మేడ్చల్ బిజెపి అభ్యర్థి ఖరారు విషయం వాయిదా పడుతూ వస్తుంది. అయితే బిజెపి నుంచి టికెట్ ఆశిస్తున్న వారు ముందు నుంచి ఉన్న వారు పి.విక్రమ్‌రెడ్డి, ఏనుగు సుదర్శన్‌రెడ్డిలలో ఏ ఒక్కరికి వచ్చినా పర్వాలేదని ఓ కొలిక్కి వారు ఇద్దరు వచ్చినట్లు ప్రచారం జరుగుతూ వస్తుంది. అయితే నక్క ప్రభాకర్‌గౌడ్ ప్రస్థావన రావటంతో బిజెపి పార్టీ నాయకులు అందరు కూడ బిజెపి అధిష్టానం ఏ నిర్ణయం తీసుకుంటుందోనని ఎదురుచూపుల్లో పడ్డారు. అయితే నామినేషన్ల స్వీకరణ గడువు ఇక మూడు రోజులు మాత్రమే ఉండటంతో బిజెపి టికెట్ ఆశిస్తున్న వారిలో, పార్టీ శ్రేణుల్లోనూ ఉత్కంఠ ఏర్పడింది. అయితే ఈ సారి ఎన్నికల్లో మేడ్చల్ నియోజకవర్గంకు సంబంధించి బిఆర్ఎస్ అభ్యర్థిని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని వారి తొలి జాబితాల్లోనే ఖరారు



చేయటం కేవలం బిజెపి మాత్రం ఈ సారి తీవ్ర జాప్యం చేస్తుండటంతో పార్టీలో అయోమయం నెలకొన్నట్లు స్పష్టం అవుతుంది. ప్రస్తుతం మాత్రం బిజెపి టికెట్ ఖరారు ఆలస్యం అవుతూ ఉండటంతో బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యనే ఉంటుందని ప్రచారం జోరుగా సాగుతుంది. బిజెపి అభ్యర్థి ఎంపిక మరింత ఆలస్యం అయితే మాత్రం బిజెపి శ్రేణులు అంత కూడ నిరుత్సాహాన్ని గురవుతూ ఇతర పార్టీలపై దృష్టి పెట్టవచ్చని కూడ ప్రచారం జరుగుతుంది. జిల్లా బిజెపి నాయకులు మాత్రం బుధవారం ఉదయం వరకు బిజెపి అభ్యర్థి ఎంపిక ఓ కొలిక్కి రావచ్చని తెలుస్తుంది. అయితే బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఇప్పటికే ప్రచారంలోకి దిగగా, బిజెపి మాత్రం ఇప్పటికీ అభ్యర్థిని ఖరారు చేయకపోవటంతో అందరిలోనూ ఈ విషయం చర్చనీయాంశంగ మారింది. ఎట్టకేలకు బుధవారం వరకు మేడ్చల్ బిజెపి అభ్యర్థి ఎవరు అనేది తేలనున్నట్లు పార్టీ నాయకులు భావిస్తున్నారు. మేడ్చల్ బిజెపి టికెట్ విషయంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఎంపి డాక్టర్ లక్ష్మణ్‌లు తరుచూ చర్చలు జరుపుతూ ఉన్నట్లు, కేవలం నక్క ప్రభాకర్‌గౌడ్ ప్రస్థావన తోనే మేడ్చల్ బిజెపి టికెట్ పెండింగ్‌లో పడి ఆలస్యం జరుగుతూ వస్తుందని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. అయితే నక్క ప్రభాకర్‌గౌడ్ కాంగ్రెస్‌లో ఉంటారా..? బిజెపిలో చేరుతారా అనేది డైలామాగ మారింది. దీంతోనే బిజెపి అధిష్టానం కూడ మేడ్చల్ బిజెపి టికెట్ పెండింగ్‌లో పెట్టినట్లు స్పష్టం అవు తుంది. ఇక ఎట్టకేలకు బుధవారం మధ్యాహ్నం వరకు మేడ్చల్ బిజెపి అభ్యర్థి ఎవరు అనేది తేల నుందని బిజెపి శ్రేణులు భావిస్తున్నారు. వారి మ ధ్య పలు సార్లు మేడ్చల్ టికెట్ విషయంపై చర్చ లు కూడ జరుగుతూ వస్తున్నట్లు కూడ ప్రచారం జరుగుతుంది. ఏది ఏమైనా బుధవారం ఓ కొలిక్కి వచ్చి బిజెపి అభ్యర్థి ఖరారు జరిగే అవకాశం ఉందని చెప్పవచ్చు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవం

-పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి,జడ్పీటిసి, చైర్మన్, నాయకులు,భక్తులు -నేడు బోనాల పండుగ,ఫలహారం బండి ఊరేగింపు

శామీర్‌పేట, నవంబరు 7, ప్రభాతవార్త

శామీర్‌పేటలోని శ్రీరేణుక ఎల్లమ్మ వారి కల్యాణోత్సవం మంగళవారం ఘనంగ జరిగింది. శామీర్‌పేటలోని శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం 6వ వార్షికోత్సవం సందర్భంగ మంగళవారం అమ్మ వారి కల్యాణోత్సవం, బుధవారం బోనాల పండుగను,గౌడ సంఘం సభ్యులు, గ్రామ భక్తులు జరుపుకోవటం జరుగుతుంది. అయితే మంగళవారం అమ్మవారి కల్యాణోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు, కల్యాణోత్సవం ఘనంగ కన్నుల పండుగగా జరిగింది. గౌడ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో బ్రాహ్మణ పండితులు పూజారి, ఒగ్గ కళాకారుల చేత శ్రీరేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవం, పూజలు నిర్వహించారు. శ్రీరేణుకా ఎల్లమ్మ ఆలయం అంత భక్తుల సందడితో భక్తి పారవశ్యంతో కిక్కిరిసి పోయింది. ఆ తరువాత గౌడసంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కల్యాణోత్సవం సందర్భంగ రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి విచ్చేసి శ్రీరేణుకా ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆయనతో పాటు శామీర్‌పేట మండల జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపిపిలు నాలిక యాదగిరి,పి.సీతరాములుగౌడ్, బి.చంద్రశేఖర్ యాదవ్,ఉపసర్పంచు ఎన్.రమేశ్, గ్రామ మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, పలువురు ప్రజాప్రతినిధులు, గౌడసంఘం అధ్యక్షులు డి.సంతోష్ గౌడ్, కమిటీ సంఘం సభ్యులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

శామీర్‌పేటలోని ఆలయంలో శ్రీరేణుకా ఎల్లమ్మ కల్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు,నాయకులు, భక్తులు తదితరులు

పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలి

-రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్

కొడంగల్,నవంబర్7,ప్రభాతవార్త ఃి

పోస్టల్ బ్యాలెట్ ద్వార తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈ నెల 8వ తేది సాయంత్రం 5గంటల వరకు అవకాశం ఉందని అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని కొడంగల్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.80 సంవత్సరాల వయస్సు గల వృద్ధులు,40శాతం కంటే ఎక్కువ అంగవైకల్యం ఉన్నావారు,అలాగే అత్యవసర సేవలు అందించే ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, రైల్వే,పోస్టల్‌శాఖ,కోవిడ్ దీర్ఘకాలిక బాధితులు తమ ఓటుహక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వార వినియోగించుకునేందుకు ఫారం-12డి ద్వార తమ పూర్తి వివరాలను పొందుపరుస్తూ దరఖాస్తు చేసుకోవాలని అయన కోరారు.

మహేశ్వరంలో 6 నామినేషన్లు దాఖలు

-రిటర్నింగ్ అధికారి సూరజ్‌కుమార్

మహేశ్వరం, నవంబర్ 7(ప్రభతావార్త) :

అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా మంగళవారం మహేశ్వరంలో ఆరు నామినేషన్లు దాఖలైనాయని రిటర్నింగ్ అధికారి సూరజ్‌కుమార్ తెలిపారు. బీఎస్పీ పార్టీ అభ్యర్థిగా కొత్త మనోహర్‌రెడ్డి, దర్మసమాజ్ పార్టీ జి.అమరేందర్, విద్యార్థుల రాజకీయ పార్టీ నుండి పి.మల్లేష్, స్వతంత్ర అభ్యర్థిగా బి.రాంచరణ్, ఎంబిఎం అభ్యర్థిగా సయ్యద్ ఆజీమ్, శివసేన నుండి జె.మహేష్ కుమార్‌లు నామినేషన్లను దాఖలు చేసినట్లు రిటర్నింగ్ అధికారి వెల్లడించారు.

సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ నెంబర్‌వన్ : ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

వాజీ యువజన సంఘం సభ్యులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మేల్యే.

పెద్దెముల్,నవంబర్7,ప్రభాతవార్త ఃి సంక్షమపథకాల అమలులలో తెలంగాణ నెంబర్‌వన్ అని ఎమ్మేల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి అన్నారు.పెద్దెముల్ మండల పరిధిలోని తట్టేపల్లి,ఆత్కూర్,ఇందూర్,హన్మాపూర్, గిర్మాపూర్,గుట్లపల్లి, జయరామ్‌తాండ,ఊమ్లానాయక్‌తాండ తదితరగ్రామాలలో ఎమ్మేల్యే పర్యటించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ..సబండ వర్గాల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రధాన లక్ష్యం అన్నారు.సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని మళ్లీ గెలిపిస్తాయని అన్నారు.ఈ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుతో రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని అయన ధీమా వ్యక్తం చేశారు.ప్రజలు కాంగ్రేస్‌పార్టీ నమ్మి మోసపోవద్దన్నారు.కారు గుర్తుకు ఓటువేసి తాండూర్‌లో బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలన్నారు.ఎమ్మేల్యే సమక్షంలో తట్టేపల్లి శివాజీ యువజనసంఘం సభ్యులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కోహిర్ శ్రీనివాస్,సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు జనార్దన్‌రెడ్డి,ఎంపిటీసిల ఫోరం అధ్యక్షులు ధన్‌సింగ్,ఎఫ్ఎస్ఐఎస్ దేవరవిష్ణువర్ధన్‌రెడ్డి,మాజీవైస్ ఎంపిపి లక్ష్మణ్,సీనియర్ నాయకులు రుక్మాపూర్ రమేష్,నారాయణగౌడ్,సొసైటీ వైస్‌చైర్మన్ అంజయ్య,వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపిటీసిలు,నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

దొంగల మైసమ్మ ఆలయంలో విగ్రహాల పునఃప్రతిష్ఠ పూజలు

తూంకుంట సమీపంలోని దొంగలమైసమ్మ ఆలయంలో విగ్రహాల పునప్రతినిష్ఠ ఆలయ పునర్నిర్మాణం పూజలు,పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న తదితరులు

శామీర్‌పేట, నవంబరు 7, ప్రభాతవార్త

తూంకుంట సమీపంలోని దొంగల మైసమ్మ ఆలయంలో విగ్రహాల పునప్రతిష్ఠ సందర్భంగ ప్రత్యేక పూజలు జరిగాయి. మంగళవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దొంగల మైసమ్మ ఆలయం లో శ్రీమైసమ్మ అమ్మవారిని మంత్రి మల్లారెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. ఆలయ కమిటీ నిర్వాహకులు తూంకుంట మాజీ సర్పంచు బి.దయాసాగర్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు జరిగాయి. దీనిలో తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, మాజీ ఎంపిపిలు బి.చంద్రశేఖర్‌యాదవ్, నాలిక యాదగిరి, బిఆర్ఎస్ అధ్యక్షులు నోముల శ్రీనివాస్‌రెడ్డి, వి.సుదర్శన్, పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు, భక్తులు, పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరికలు

మాడ్గుల,నవంబర్07,ప్రభాతవార్త:-మండలంలోని దొడ్లపహాడ్,గిరికొత్తపల్లి గ్రామలో యువకులు కాంగ్రెస్ పార్టీనుండి బిఆర్ఎస్‌లో చేరారు.కల్వకుర్తి ఎమ్మెల్యే,బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గుర్క జైపాల్‌యాదవ్ సమీక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు.పార్టీలో చేరిన యువకులకు పార్టీ కండువలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు ప్రతి కార్యకర్త పనిచేయాలన్నారు.ముఖ్యమంత్రి కేసిఆర్ సంక్షేమ పథకాలు రాష్ట్రంలో ప్రతి ఇంటికి చేరాయన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, బ్రహ్మం గౌడ్,శ్రీనివాస్ తదితరులు పాల్గోనారు.

జిల్లా వ్యాప్తంగా 13నామినేషన్ల స్వీకరణ : కలెక్టర్ గౌతమ్

-ఎన్నికల నిబంధనలు పాటించాలి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 7, ప్రభాతవార్త

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ ఐదు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మంగళవారం 13నామినేషన్లు అందినట్లు మేడ్చల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ పేర్కొన్నారు. మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ పేర్కొం టూ మేడ్చల్ జిల్లా వ్యాప్తంగ ఐదు కార్యాలయాల్లో రిటర్నింగ్ అధికారులకు 13నామినేషన్లు అందినట్లు వివరించారు. మేడ్చల్ నియోజకవర్గంకు 6 నామినేషన్లు, కుత్బుల్లాపూర్‌కు 2, మల్కాజ్‌గిరికి 2, కూకట్‌పల్లికి 1, ఉప్పల్‌కు 2 నామినేషన్ల వారీగ ఆర్ఓలు స్వీకరించారని ఆయన అన్నారు. ఎన్నికల నామినేషన్లను సమర్పించే సమయంలో ఎన్నికల నిబంధనలను పాటించాలని, సహకరించాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు.

ఆరు గ్యారంటీ పథకాలతో ప్రజల్లోకి కాంగ్రెస్

-కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింలు యాదవ్

లింగాపూర్ తండలో కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ పథకాలను వివరిస్తున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలు యాదవ్

శామీర్‌పేట, నవంబరు 7, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రజల్లోకి వెళ్లటం జరుగుతుందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల మంచి ఆదరణ చూపు తున్నారని మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలు యాదవ్ పేర్కొన్నారు. మంగళవారం రాత్రి మూడుచింతలపల్లి మండలం లోని లింగాపూర్ తండలో కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంను నిర్వహించారు. ప్రజలు కాంగ్రెస్‌ను గెలిపించాలని భావిస్తున్నారని ఆయన అన్నారు. టిపిసిసి ఉపాధ్యక్షులు, మేడ్చల్ కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌ను గెలిపించటానికి ప్రజల నుంచి మంచి ఆదరణ స్పందన లభిస్తుందని అన్నారు. మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఖాయమని, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ పార్టీ అధికారం తథ్యమని బి.నర్సింలుయాదవ్ ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు పలువురు మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. దీనికి ముందుగా కేశవరం గ్రామంలోనూ ఇంటింటా కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

కాంగ్రెస్‌లో చేరిన ముద్దాయిపేట మాజీ సర్పంచ్

పుల్కల్, నవంబరు 7, ప్రభాతవార్త: మండలంలోని ముద్దాయిపేట గ్రామ మాజీ సర్పంచ్ మాణయ్య అనుచరులతో మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనుచరులతో కాంగ్రెస్‌లో చేరిన మాణయ్యను అందోల్ కాంగ్రెస్ అభ్యర్థి, సిడబ్ల్యూసి శాశ్వతసభ్యులు, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర్ రాజనర్సింహా పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే 6 గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరేందుకు ఆయా పార్టీల నాయకులు ఉత్సాహం పడుతున్నారని దామోదర రాజనర్సింహా పేర్కొన్నారు.

బిఆర్ఎస్‌లో కార్యకర్తలకు సముచిత స్థానం

ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

రామచంద్రాపురం, నవంబరు 7, ప్రభాతవార్త: బిఆర్ఎస్‌పార్టీలో యువ కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి, పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం పటాన్‌చెరు పట్టణంలోని జీఎంఆర్ కన్వెన్షన్‌సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో భారతీనగర్ డివిజన్ పరిధిలోని ఎంఐజి, బిహెచ్ఈఎల్ కాలనీలకుచెందిన అశ్వింత్, శ్రీనివాస్, భాను, హరికృష్ణ ఆధ్వర్యంలో 120 మంది యువకులు మహిపాల్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరగా పార్టీ కండువాలు కప్పి కారెక్కించుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిపి శ్రీశైలం యాదవ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ ప్రమోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బిఆర్ఎస్‌లో చేరిన పాట్టిపల్లి కాంగ్రెస్ నాయకులు

సదాశివపేట, నవంబరు 7, ప్రభాతవార్త: మండలంలోని పొట్టిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు 20మంది మంగళవారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సర్పంచ్ ఇంగ్లపు అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షులు పి మహేంద్రనాథ్, నాయకులు పి.ఉదయ.భాస్కర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు బేగరి మాణయ్య, బేగరి బాలరాజు, బేగరి బుజంత్‌రావు, బేగరి సుజంత్ రావు, కొర్మణి శేఖర్, కొర్మణి రమేష్, హన్మయిపేట సంతోష్, ఇంగ్లపు యేసయ్య, తలారి చంద్రయ్య, మహిళా కార్యకర్తలు పడకంటి సుశీల, పడకంటి వినోద, బేగరి అంబమ్మ, బేగరి రత్నమ్మ, కొర్మణి శివలీలలు బిఆర్ఎస్‌లో చేరగా బిఆర్ఎస్ అభ్యర్థి చింత ప్రభాకర్ పార్టీ కండువాలు కప్పి కారెక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు, నాయకులు నరేష్‌గౌడ్, హన్మంత్‌రెడ్డి పాల్గొన్నారు.

వినియోగదారులకు బ్యాంకింగ్ సేవలను అందించనుంది

శామీర్‌పేట నవంబరు7,ప్రభాతవార్త : ప్రముఖ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ఉజ్జీవన్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ సీనియర్ సిటిజన్‌లకు బ్యాంకింగ్‌ను మరింత అందుబాటులోకి తెచ్చేందుకు,సౌకర్యవంతంగా చేయడానికి ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి ఖర్చు లేకుండా సీనియర్ సీటిజన్లకు,విభిన్న సామర్థ్యం ఉన్న వినియోగదారులకు తన డోర్‌స్టెప్ బ్యాంకింగ్ సేవల గణనీయమైన మెరుగుదలని ప్రకటించింది.ఇది చేకూర్పు ,కస్టమర్ కేంద్రీకృతను ప్రోత్సహించడానికి బ్యాంక్ నిబద్ధతను అనుగుణంగా ఉంటుంది.

ప్రజా సంక్షేమం కాంగ్రెస్‌పార్టీతోనే సాధ్యం: సుధీర్‌రెడ్డి

-సర్కార్ మార్పు కోరుకుంటున్న ప్రజలు: వజ్రేశ్

-6 గ్యారెంటీ పథకాలపై విస్తృత ప్రచారం

ఘట్‌కేసర్, నవంబర్ 7, ప్రభాతవార్త:

రాచరిక, నియంత కేసీఆర్ పాలన నుంచి ప్రజలు మార్పు కోరుకుంటున్నారని మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ అంబేద్కర్‌నగర్‌లో మంగళవారం 11వ వార్డు కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. సుధీర్‌రెడ్డి, మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌తో కలిసి రిబ్బన్ కత్తిరించి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజల సంక్షేమం కోసమే పథకాలను అమలు చేస్తుందన్నారు. బ్యాంకుల జాతీయ కరణ ద్వారా అర్హులైన పేదలకు సంక్షేమ పథకాలు అందించిందని పేర్కొన్నారు. ఏఐసీసీ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని ఆమెకు పదవిపై వ్యామోహం లేదని సోనియా, రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి పదవిని త్యాగం చేసి ఆర్థికవేత్త మన్‌మోహన్‌సింగ్‌కు ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలో కేసీఆర్ కుటుంబపాలన కొనసాగించారని బీఆర్ఎస్‌కు ప్రజలు ఈఎన్నికల్లో గట్టిగా బుద్దిచెబుతారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం, పింఛన్లు రూ.4 వేలు, అర్హులైన మహిళలకు నెలకు రూ.2,500లు, ఇంట్లో వృద్దులకు ఇద్దరికి పింఛన్లు, ఆరోగ్య పథకం కింద రూ.10 లక్షల వరకు వైద్య చికిత్స, రైతులకు రూ.15 వేలు తదితర పథకాలు అమలు చేస్తుందని తెలిపారు. కేసీఆర్ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను విస్మరించి నియంతగా వ్యవహరిస్తూ ప్రజాప్రతినిధులకు విలువ లేకుండా చేశారని విమర్శించారు. సోనియాగాంధీ ప్రకటించిన 6

ఘట్‌కేసర్ అంబేద్కర్‌నగర్‌లో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడుతున్న మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి, అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్

గ్యారెంటీలను ప్రజలకు వివరించి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి వజ్రేశ్ యాదవ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని సుధీర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, జడ్పీఫ్లోర్‌లీడర్ సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి, మేడ్చల్‌బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్, మున్సిపల్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలుయాదవ్, ఆర్‌బిఎస్ సమన్వయకర్త కొంతం అంజిరెడ్డి, కౌన్సిలర్ కడుపొల్ల మల్లేశ్, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, మాజీ వార్డుసభ్యులు రహిముద్దిన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు బర్ల రాధాకృష్ణ, కందకట్ల మాధవరెడ్డి, బొక్క సత్తిరెడ్డి, అబ్దుల్‌ఖయ్యూమ్, సుధాకర్, రాజు, జగదీష్, జబ్బార్, సుధాకర్‌రెడ్డి, ఆరీఫ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘట్‌కేసర్‌లో చేరికలతో కాంగ్రెస్‌పార్టీ బతోపేతం

పార్టీలో చేరిన మాజీ ఉపసర్పంచ్ శోభారాణితో నాయకులు

-మాజీఉపసర్పంచ్ శోభారాణి చేరిక..కార్యాలయం ప్రారంభం

ఘట్‌కేసర్, నవంబర్ 7, ప్రభాతవార్త:

ఘట్‌కేసర్ మున్సిపల్‌లో కాంగ్రెస్‌పార్టీ మరింత బలోపేతం అవుతుందని పీసీసీ మాజీ కార్యదర్శి కట్టా జనార్దన్‌రెడ్డి, మేడ్చల్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేశ్‌గౌడ్‌లు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్ చౌరస్తాలో కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా ఎన్ఎఫ్‌సీనగర్ మాజీ ఉపసర్పంచ్ చల్లా శోభారాణి బీఆర్ఎస్‌పార్టీకి గుడ్‌బై చెప్పి కాంగ్రెస్‌పార్టీలో చేరారు. ఆమె తన అనుచరులతో కలిసి కట్టా జనార్దన్‌రెడ్డి, మహేశ్‌గౌడ్‌ల సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేశ్‌యాదవ్‌ను గెలిపించేందుకు అందరూ కృషి చేయాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు మామిళ్ల ముత్యాలుయాదవ్, కౌన్సిలర్లు బొక్క సంగీత, కడుపొల్ల మల్లేశ్, మాజీ సర్పంచులు అబ్బసాని యాదగిరియాదవ్, మెడబోయిన వెంకటేశ్, మాజీ ఎంపిటిసి జంపాల రమేశ్, మాజీ ఉపసర్పంచ్ చిల్కూరి మచ్చేందర్‌రెడ్డి, డిసిసి కార్యదర్శి ఉల్లి అంజనేయులు, మైనారిటీ జిల్లా నాయకులు ఫారూఖ్, మాజీ వార్డుసభ్యులు బొక్క ప్రభాకర్‌రెడ్డి, బొక్క జంగారెడ్డి, వివి.వెంకట్‌నారాయణ, మీసాల సుధాకర్‌రావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొక్క సంజీవరెడ్డి, నాయకులు కట్కూరి నర్సింగ్‌రావు, బొక్క సత్తిరెడ్డి, బొక్క ప్రభాకర్‌రెడ్డి, రాజారత్నం, బొక్క సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బహిరన్‌దిబ్బలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

అల్లాదుర్గం, నవంబరు 7, ప్రభాతవార్త: అందోల్ బిఆర్ఎస్ అభ్యర్థి చంటి క్రాంతికిరణ్ గెలుపే లక్ష్యంగా ఆ పార్టీ నాయకులు మంగళవారం బహిరన్ దిబ్బ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు అంజియాదవ్, ఎంపిటిసి దశరథ్, నక్క సూర్యకుమార్, అల్లాదుర్గం పట్టణ అధ్యక్షులు గద్దె చంద్రయ్య, నాయకులు కంచరి బ్రహ్మం, బసవరాజ్, రైతు సంఘం అధ్యక్షులు రమేష్, లతీఫ్, మాజీ సర్పంచ్‌లేకి రమేష్, గ్రామ కమిటి అధ్యక్షులు దుర్గయ్య, ఉప సర్పంచ్ నరసప్ప వార్డు సభ్యులు బసవరాజ్‌ల ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్‌కు మరో మారు అధికారం అప్పగిస్తే రాష్ట్ర అన్ని రంగాల్లో రాణిస్తుందని ఇంటింట ప్రచారం నిర్వహించారు. బిఆర్ఎస్ హయాంలోనే అల్లాదుర్గంకు ప్రభుత్వం జూనియర్ కళాశాల భవనం, సిఐ కార్యాలయం, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయితీరాజ్, ఇంజనీరింగ్, నీటి పారుదల శాఖ, ఇంజనీరింగ్ సబ్ డివిజన్ మంజూరై నాలుగు మండలాలకు నేడు అల్లాదుర్గం కేంద్రంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ చొరవతో సివిల్ జడ్జి కోర్టు మంజూరు అయిందన్నారు.

గత హామీలు ఎందుకు ఆమలు చేయలేదు జగ్గారెడ్డి చెప్పాలి

ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి ఉపాధ్యక్షుడు పట్నం మాణిక్యం

మున్సిపాలిటి నవంబరు 7,ప్రభాతవార్త: మొసపూరిత హమీలతో గెలిచిన సంగారెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగ్గారెడ్డి, మరోసారి నియోజకవర్గం ప్రజలకు మోసం చేయడానికి వస్తున్నాడని ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి ఉపాధ్యక్షుడు పట్నం మాణిక్యం అన్నారు. గతంలో ఇచ్చిన హమీలను ఎంత వరకు ఆమలు చేశారో ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మంగళవారం సంగారెడ్డిలో ఆయన మాట్లాడుతూ గెలిస్తే 40 వేల ప్లాటు, గల్లీకి ఒక ఎటిఎమ్ ఏర్పాటు, జీతం మొత్తం పెన్షన్‌దారులకు ఇస్తా వంటీ హమీలను ఇచ్చి, ఆమలు చేయకుండా ప్రజలను మోసం చేశాడని ఆరోపించారు. కనీస అవసరాలు కూడ తీర్చలేని వ్యక్తి మనకు అవసరమా అని ప్రశ్నించారు. గ్రామాల్లో తిరగలేని పరిస్థితి నెలకొన్న జగ్గారెడ్డి, బిఆర్ఎస్‌కు పోటీయో కాదని పట్నం మాణిక్యం అన్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బొంగుల విజయ లక్ష్మి, సిసిడి మాజీ చైర్మేన్ విజేందర్‌రెడ్డి, డాక్టర్ శ్రీహరి, ఆత్మకూర్ నాగాష్, పార్టీ పట్టణ కార్యాదర్శి నర్సింలు, నరహరిరెడ్డి, జలందర్‌రావు, పాల్గొన్నారు.

బండలగూడలో బిఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

రామచంద్రాపురం, నవంబరు 7, ప్రభాతవార్త: మండల పరిధిలోని బండలగూడలో మాజీ ఎంపిపి అధ్యఓఉలు యాదగిరి యాదవ్ బిఆర్ఎస్ శాసన సభ అభ్యర్థి గూడెం మహిపాల్‌రెడ్డి తరపున మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. గత 9 సంవత్సరాలలో మహిపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో కొనసాగిన అభివృద్దిని మూసి మరో మారు మహిపాల్‌రెడ్డికి ఓట్లతో ఆశీర్వదించాలని వేడుకున్నారు. బిఆర్ఎస్ హయాంలో బండ్లగూడలో కొనసాగిని అభివృద్దిపై అవగాహన కల్పించారు.

బిజెపి ప్రచార రథాలు ప్రారంభం

జహీరాబాద్, నవంబరు 7, ప్రభాతవార్త: జహీరాబాద్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థి రాంచందర్ రాజనర్సింహా ఎన్నికల ప్రచార రథాలను మంగళ వారం బిజెపి రాష్ట్ర నాయకులు మొగిలిగుండ్ల జైపాల్‌రెడ్డి, బిజెపి అభ్యర్థి రాం చందర్ రాజనర్సింహాలు పార్టీ నాయకులు జైజై నినాదాలు చేస్తూ ఉండగా ప్రచారంభించారు. పట్టణంలోని భవాని మాత ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించిన ఎన్నికల ప్రచార రథాలను నాయకులు ప్రారంభించారు.కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి రామ్‌చందర్ నాయకులు, కపాల్గొన్నారు.

బండ్లగూడలో భారత రాష్ట్రసమితి ఇంటింటి ప్రచారం

పటాన్‌చెరు, నవంబర్ 7,ప్రభాతవార్త: బండ్ల గూడలో గేమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ బిఆర్ఎస్ అభ్యర్థి గూడెం మైపాల్‌రెడ్డి తరుపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బండ్లగూడ గ్రామంలో ఎమ్మెల్యే మహిపాలొరెడ్డి గత తోమ్మిదేళ్లలో యాభై కోట్ల రుపాయల అభివృద్ధిని చేశారని, గతంలో ఈ ప్రాంతమంతా కాలుష్యమయమైన త్రాగు నీరు లేక ప్రజలంతా తీవ్ర ఇబ్బందులు పడేవారని, పటాన్‌చెరు శాసనసభ్యులు మహిపాల్‌రెడ్డి ఎన్నికైన బండ్లగూడ ప్రజలకు ఇంటింటికి నల్లావోచ్చి త్రాగు నీరు అందిస్తున్న మన్నారు. ఎమ్మెల్యే మహిపాలొరెడ్డి సహకారంతో బండ్లగూడ ప్రజలకు,మౌళిక సదుపాయాలు అభివృద్ధి జరిగిందని, నాణ్యమైన విద్యుత్తును వినియోగించుకుంటున్నారని యాదగిరి యాదవ్ అన్నారు. ప్రజలంతా నవంబర్ 30వ తేదిన జరిగే ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.

త్వరలో సంరక్షణ సేవలను అందిస్తుంది

చేవెళ్ల నవంబరు7,ప్రభాతవార్త : సీకే బిర్లా గ్రూప్ తన సమగ్ర సంతానోత్పత్తి మరియు ఐవిఎస్ కేంద్రం బిర్లా ఫెర్టిలిటి,ఐవిఎఫ్‌ను త్వరలో హైదరాబాద్‌లో ప్రారంభించనుంది.21 కేంద్రాలకు అదనంగా ఈ కేంద్రం తన సేవలను అందించనుంది. తెలంగాణలో దశాబ్దాలుగా పనిచేస్తున్న తన పెద్ద పబ్లిక్ లిస్టెడ్ గ్రూప్ కంపెనీలతో ఇండ్రస్టియల్స్లిమిటెడ్ (హెచ్ఐఎల్) బిర్లా గ్రూప్‌కు సుదీర్ఘ అనుభవం ఉంది.బీర్ల ఫెర్టిలిటి ఐవిఎస్ అత్యుత్తమ క్లినికల్పలితాలు,పరిశోధన ,ఆవిష్కరణలతో సంతానోత్పత్తి భవిష్యత్తును మార్చాలనే దృక్పథంతో సంతానోత్పత్తి సంరక్షణలో గ్లోబల్ లీడర్‌గా ఉండాలని లక్ష్యంగా పెట్టుకుంది.

కాంగ్రెస్‌లో చేరిన పుల్కల్ సర్పంచ్

పుల్కల్, నవంబరు 7, ప్రభాతవార్త: పుల్కల్ గ్రామ సర్పంచ్, బిజెపి నాయకులు శ్రావణ్‌కుమార్ మంగళవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ లో చేరిన సర్పంచ్, అనుచరులతో అందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర్ రాజ నర్సింహా కండువాలు కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు.

బిఆర్ఎస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మొద్దు

కాంగ్రెస్ పార్టీ మెదక్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు

నిజాంపేట, నవంబర్ 7, ప్రభాతవార్త : బిఆర్ఎస్ పార్టీ కల్లబొల్లి మాటలు నమ్మొద్దని ప్రజల పక్షం ఎల్లప్పుడూ కాంగ్రెస్ ఉంటుందని మెదక్ కాంగ్రెస్ అభ్యర్థి మైనంపల్లి రోహిత్‌రావు అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన నిజాంపేట మండల పరిధిలోని జడ్‌చెరువు తండా, బచ్చరాజుపల్లి, శౌకత్‌పల్లి, తిప్పనగుల్ల, నార్లాపూర్, వెంకటాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో మెదక్‌లో అభివృద్ధి చేసింది ఏమి లేదని, దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డిపై పోటీ కాదని సిద్దిపేట మంత్రి హరీష్‌రావుపై పోటీ అన్నారు. 24 గంటల కరెంటు విషయంలో అబద్దపు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ కల్లిబొల్లి మాటలు నమ్మొద్దన్నారు. 6 గ్యారెంటీలతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేష్‌రెడ్డి, సుప్రభాతరావు, జిల్లా కార్యదర్శి పంజా మహేందర్, రామచంద్రగౌడ్, పట్టణ అధ్యక్షుడు నసీరుద్దీనన, దాత్రిక మారుతి, రామావత్ వినోద్, ఆకుల బాలయ్య, నరేందర్, ముత్యాల మధుసూదన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, గోపాల్, నరేష్, వైన్స్ వెంకటేష్‌గౌడ్, జాల శ్రీకాంత్, అజయ్, రాజు, కాకి రాజయ్య, కరుణాకర్, కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సొంత గూటికి చేరిన మాజీ సర్పంచ్

న్యాల్‌కల్, నవంబరు 7, ప్రభాతవార్త: మాజీ సర్పంచ్ యునూస్‌ఖాన్ అనుచరులతో కలిసి మంగళవారం సొంత గూడైన కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంగళవారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో యునూస్‌ఖాన్ తన అనుచరులతో కలిసి కాంగ్రెస్ గూటికి రాగా కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ చంద్రశేఖర్ పార్టీ కండువా కప్పి స్వాగతం పలికారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సిద్దిలింగయ్యస్వామి, మాజీ సర్పంచ్ గిరీష్‌రావుజ్యోషి, నాయకులు నందు,రాజు, శ్రీనివాస్, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

దత్తగిరి ఆశ్రమంలో ఢిల్లీ వసంత్ పూజలు

ఝరాసంగం, నవంబరు 7, ప్రభాతవార్త: మండల పరధిలోని బర్దీపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమాన్ని మంగళవారం భారతీయ జనతా పార్టీ నాయకులు, సామాజిక ఉద్యమకారులు ఢిల్లీ వసంత్ దర్శించుకున్నారు. ఆశ్రమంలోని ఆలయాలను, జ్యోతిర్లింగాలను, పంచ వృక్షాలను దర్శించుకుని ఆశ్రమ పీఠాధిపతులతో పలు విషయాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా ఢిల్లీ వసంత్ మాట్లాడుతూ మండలంలోని ఎల్లోయి గ్రామానికి చెందిన చాకలి దశరథ్ గతంలో చెరుకురైతుల సమస్యలతో కొట్టుమిట్లాడుతున్నారని ఆత్మహత్య చేసుకున్నారని, దశరత్ కలలకు శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందని, అందుకు ఒకరోజు దశరత్ సమాధి వద్ద జాగరణ, రాత్రికి నిద్రచేశామన్నారు. మంగళవారం ఆశ్రమంలో ఆశ్రమ పీఠాధిపతులకు కలుసుకుని ధర్మాన్ని కాపాల్సిన అవసరంపై చర్చించామన్నారు. జహీరాబాద్ ప్రాంతంలోని చక్కర కర్మాగారంకు కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, అందుకు పీఠాధిపతుల సూచనలు, సలహాలు తీసుకున్నామన్నారు. రాజకీయా లకు అతీతంగా ప్రతి నాయకులు కర్మాగారాన్ని రక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు విశ్వనాథ్ యాదవ్, ఢిల్లీ వసంత్ బృందం సభ్యులు భూమన్ స్టీవెన్స్‌న్, విష్ణువర్ధన్ ఉన్నారు.

బిఆర్ఎస్ హయాంలో అభివృద్ధి శూన్యం

చిన్నశంకరంపేట,నవంబర్ 7,ప్రభాతవార్త: బిఆర్ఎస్ పార్టీ హయాంలో నియోజకవర్గ అభివృద్ధి శూన్యం అని జిల్లా నాయకులు ఆవుల గోపాల్‌రెడ్డి అన్నారు. మంగళవారం గవ్వలపల్లిలో ఇంటింటికి తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ఉండి నాయకులే బయటకు వెళ్లారని, కార్యకర్తలు వెళ్లలేదని, ప్రజలు కాంగ్రెస్‌తోనే

11న మాదిగల విశ్వరూప మహాసభ

తలకొండపల్లి నవంబరు7,ప్రభాతవార్త :

11న జరిగే మాదిగల విశ్వరూప మహాసభకు ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని ఎమ్మార్పిఎస్ నాయకులు పిలుపునిచ్చారు.మంగళవారం తలకొండపల్లి మండల పరిధిలోని చెన్నారం గ్రామంలో ఎమ్మార్పిఎస్ నాయకులు ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ....నవంబరు 11న హలో మాదిగ చలో పెరేడ్ గ్రౌండ్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.30ఏళ్ల సుదీర్ఘ ఉద్యమ ఆకాంక్షను నెరవేర్చేందుకు లక్షలాదిగా తరలిరావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిఎస్ జిల్లా సెక్రెటరీ పోతుగంటి శ్రీకాంత్ మాదిగ, ఎమ్మార్పిఎస్ నాయకులు ప్రకాష్ మాదిగ,మహేష్ మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ రెబర్ అభ్యర్థిగా దండెం రాంరెడ్డి యాచారంలో ప్రచారం

నాయకులతో దండెం రాంరెడ్డి

యాచారం నవంబరు7,ప్రభాతవార్త :

ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం యాచారం మండల, మేడిపల్లి ,యాచారం,మాల్ ,తాడిపర్తిల గ్రామాలకు చెందిన కాంగ్రెస్ ముఖ్యనాయకులు,కార్యకర్తలతో రెబల్ అభ్యర్థి దండె రాంరెడ్డి సమావేశమైయ్యారు.ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు నియోజకవర్గ ప్రజల అభీష్టం మేరకు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయడం జరిగిందని మన గ్రామాల నుండి అత్యధిక ఓట్లు వచ్చేలా కృషి చేసి గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా నాయకులు,కార్యకర్తలు దండె రాంరెడ్డికి సంపూర్ణ మద్దతును తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన నాయకులు ఏర్పుల శేఖర్ యాదవ్,సోమయ్య యాదవ్ కుమార్,యువజన నాయకులు బైకాని శ్రీకాంత్ యాదవ్,దార అంజయ్య,దార దశరథ,పెరుమండ్ల శివ, చిలుకల బుగ్గ రాములు,జెనిగల శ్రీశైలం,చిలుకల కృష్ణయ్య,తెలగమల్ల ఎట్టయ్య,వరికుప్పల వెంకటేష్,శంకర్,అదేకర్ రఘువీర్, కొండాపూర్ వెంకటేష్,సేవాదళ్ చైర్మన్ కందుకూరి మల్లారెడ్డి,సినయర్ కాంగ్రెస్ నాయకుడు సౌండ్ శ్రీను,సురకంటీ రాజశేఖర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి హతిరామ్,డిఆర్ఆర్ యువసేన ప్రెసిడెంట్ తండ్రా నర్సింహ,వార్డుమెంబర్ కాంటెకర్ రాహుల్,సేవాదళ్ చైర్మన్ రాంబాబు,సాయి,శ్రీనాథ్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు ఓటేస్తే కష్టాలు తప్పవు

-ఆలోచించి ఓటేసి అభివృద్ధి వైపు నిలవాలి

ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొత్తూర్, నవంబర్ 7, ప్రభాతవార్త :

రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతో ఈసారి ఎన్నికల్లో కారు మనదే సర్కార్ మనదే అని దేవేందర్‌యాదవ్ అన్నారు. కొత్తూర్ పురపాలికలో మంగళవారం ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తరపున ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌కు ఓటు వేసి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌ను గెలిపిస్తే కొత్తూర్ మున్సిపాలిటీ మరింత అభివృద్ధి జరుగుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీని నమ్మితే రాష్ట్ర అంధకారం అవుతుందని కాంగ్రెస్‌కు ఓటు వేస్తే కష్టాలు తప్పవు అన్నారు. కాంగ్రెస్ మాయమాటలు నమో మ్ముద్దని ఆలోచించి ఓటేసి అభివృద్ధి వైపు నిలవాలన్నారు. అభివృద్ధి చేసే బీఆర్ఎస్ పార్టీ వైపు ఉంటారో రాష్ట్రాన్ని అంధకారం చేయాలని చూస్తున్న కాంగ్రెస్ వైపు ఉంటారో ప్రజలే నిర్ణయించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో కోస్గి శ్రీనివాస్, జె.శివ, రవినాయక్, ఆంజనేయులుగౌడ్, శ్రీనివాస్‌చారి, బాలు, కె.లక్ష్మయ్య, విష్ణు, మహేష్, పార్టీ కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

భీం భరత్ ఘన స్వాగతం పలికిన మండల నాయకులు

మొయినాబాద్, నవంబర్ 7 ప్రభాతవార్త:

ఎట్టకేలకు చేవెళ్ల కాంగ్రెస్ టికెట్‌పై ఉత్కంఠకు తెరపడింది. స్థానికుడైన భీమ్‌భరత్‌కే బి ఫాం ఇవ్వడంతో కాంగ్రెస్ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్యం ఠాకూర్, ఏఐసిసి సెక్రెటరీ మన్సూర్ అలీ ఖాన్ చేతలు మీదుగా పామెన భీం భరత్ మంగళవారం బి ఫాం అందుకున్నారు. దీంతో మొయినాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు భీమ్ భరత్‌కు ఘనస్వాగతం పలికారు. గత మూడు రోజులుగా చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థిని మారుస్తారనే ప్రచారం ఊపందుకోవడంతో కాంగ్రెస్ క్యాడర్ కొంత నిస్తేజానికి గురయ్యారు. చివరకు భీమ్ భరత్‌కే టికెట్ దక్కడంతో హర్షం వ్యక్తం చేశారు. గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున సంబురాలు చేసుకున్నారు. కాగా భీమ్ భరత్ బి ఫాంతో ఆర మైసమ్మ ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి దర్శనం అనంతరం ఆయన మొయినాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా భీమ్ భరత్ మాట్లాడుతూ కాంగ్రెస్ గెలుపు ఖాయమని అన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల కషి వల్లే తనకు బి ఫాం వచ్చిందని అన్నారు. తనకు బి ఫాం వచ్చేందుకు విశేష కృషి చేసిన ఏఐసిసి నాయకుడు రోయ్ చౌదరి, తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, తదితరులుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు కార్యకర్తలు మాట్లాడుతూ చేవెళ్ల అడ్డ నుంచి కాంగ్రెస్‌ను గెలిపించి భరత్‌ను అసెంబ్లీకి పంపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

చేవెళ్ల కాంగ్రెస్ అభ్యర్థిగా బి.ఫాం అందుకున్న పామెన భీం భరత్, ఘన స్వాగతం పలికిన మొయినాబాద్ మండల కాంగ్రెస్ నాయకులు

నియోజకవర్గ అభివృద్ధి చేశాం... చేస్తున్నాం... చేయబోతున్నాం

- షాద్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్
- ఆర్డీఓ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్

నామినేషన్ వేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్, నవంబర్ 7, (ప్రభాతవార్త) :

షాద్‌నగర్ నియోజకవర్గాన్ని గత 10 సంవత్సరాల్లో ఎంతో అభివృద్ధి చేశామని, అదేవిధంగా ప్రస్తుతం చేస్తున్నాము, భవిష్యత్తులో మళ్లీ గెలిచి మరింత అభివృద్ధి చేయబోతున్నామని షాద్‌నగర్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ స్పష్టం చేశారు. మంగళవారం షాద్‌నగర్ ఆర్డీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా తన నామినేషన్‌ను ఎన్నికల అధికారికి అందజేశారు. అనంతరం కార్యాలయం వెలుపల ఉన్న మీడియాతో ఆయన మాట్లాడుతూ... గడిచిన 10 సంవత్సరాల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని, ప్రతి పల్లెలో అభివృద్ధి పనులు జరిగేలా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేశారన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని వాటిని నియోజకవర్గంలో పూర్తిగా అమలు అయ్యే విధంగా చూడటం జరిగిందన్నారు. అదేవిధంగా గత 10 ఏళ్లలో నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి చేశానో ప్రజలకు తెలుసని, మళ్లీ అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి చేసి చూపిస్తానని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మరో సారి గెలిస్తే మెనిఫెస్టోలో చెప్పిన ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజలకు అందజేయడం జరుగుతుందని, అందుకు ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. అంతకు ముందు గట్టుపల్లి, చటాన్‌పల్లి గ్రామాల్లోని ఆంజనేయ స్వామి దేవాస్థానాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే నామినేషన్‌కు నలుగురి మాత్రమే అధికారులు అనుమతిని ఇవ్వడంతో సీనియర్ న్యాయవాది మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, మాజీ ఎంపీపీ బెంది శ్రీనివాస్‌రెడ్డి, సిద్దుల కుమార్‌లు ఎమ్మెల్యే వెంట నామినేషన్ కేంద్రంలోకి వెళ్లారు. నామినేషన్ కేంద్రం వద్ద ఏసీపీ రంగస్వామి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. శంషాబాద్ డీసీపీ నారాయణరెడ్డి నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రం వద్ద ఎలాంటి అవంచనీయ సంఘటనలు జరగకుండా గట్టి బందోబస్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ ప్రతాప్‌లింగం మీడియాకు స్పష్టం చేశారు.

ఆదరించండి... అభివృద్ధి చేస్తా

-ఐక్యతతో కలిసి పనిచేద్దాం... కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం.. -కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి

ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

మాడ్గుల,నవంబర్ 07 ప్రభాతవార్త:

కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకే ఎమ్మెల్యేగా బరిలో నిలిచానని, కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని, కల్వకుర్తి గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మాడ్గుల మండలంలోని అన్నెబోయిన్‌పల్లి, సుద్దపల్లి, అశిరెడ్డిపల్లి, అంతంపేట,అందుగుల,కుభ్యతాండ గ్రామాలలో కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం నియంతృత్వ విధానాలతో నిరంకుశ పాలన సాగిస్తోందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని మండిపడ్డారు. కల్వకుర్తి ప్రస్తుత ఎమ్మెల్యే మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన నియోజకవర్గాన్ని ఏ మాత్రం అభివృద్ధి చేయలేదని, మాటలు తప్ప చేసిందేమి లేదని, దీంతో నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబాటుకు గురైందని ఆరోపించారు. నియోజకవర్గంలో సాగునీటి సమస్యను కూడా తీర్చలేదని, ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేయడంలో, విద్యా వ్యవస్థను అభివృద్ధి చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు. కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలో మిగిలి ఉన్న కాల్వ నిర్మాణ పనులు కూడా పూర్తి చేయ లేదని విమర్శించారు. త్వరలో నిర్వహించే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యేగా గెలిపిస్తే నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి సేవకుడిగా పనిచేస్తానని తెలిపారు. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజా సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని, ఆరు గ్యారెంటీ పథకాలను అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలనకు ప్రజలు చరమగీతం పాడాలని, తెలంగాణలో ప్రజాస్వామ్య పాలనను తీసుకొచ్చేందుకు, తెలంగాణ అభివృద్ధి కోసం ప్రజలు, నాయకులు ఐక్యతగా పని చేసి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు.

అధికార పార్టీ సర్పంచ్..కాంగ్రెస్‌లోకి

-అభివృద్ధిని కాంక్షించి కసిరెడ్డి బాటలోనే కాంగ్రెస్‌లోకి సర్పంచ్ జయలక్ష్మి రాజు

మాడ్గుల, నవంబర్ 07 ప్రభాతవార్త:-

మాడ్గుల మండలం అందుగుల గ్రామంలో అధికార పార్టీకి చెందిన సర్పంచ్ జయలక్ష్మిరాజు, వార్డు సభ్యులు రమణపల్లి రమేష్, కొప్పుల అలివేలు, చెన్నయ్యగౌడ్‌తో పాటు పలువురు నాయకులు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కసిరెడ్డి నారాయణరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ జయలక్ష్మి రాజు మాట్లాడుతూ 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఎలాంటి అభివృద్ధి జరగలేదని, ఈ ప్రాంత ఎమ్మెల్యే తన స్వలాభాల కోసమే పనిచేశారు కానీ ఈ ప్రాంత అభివృద్ధిని విస్మరించారన్నారు. కసిరెడ్డి నారాయణరెడ్డి ఎమ్మెల్సీగా పదవిలో ఉండి ఈ ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశారోనని, అలాంటి వ్యక్తి అభివృద్ధిని కాంక్షించి బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో ఈ ప్రాంతం పూర్తిగా అభివృద్ధి చెందుతుందనే విశ్వాసం ఉందని, ఆయన హయంలోనే కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు కృషి చేస్తామని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో కల్వకుర్తి ఆగమైందని, విద్య, వైద్యానికి నోచుకోక ఈ ప్రాంత ప్రజలు అల్లాడుతున్నారని ఆయన విమర్శించారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను మభ్య పెట్టి మరోసారి గద్దెనెక్కేందుకు చూస్తున్నారే తప్ప రాష్ట్ర, ప్రజల అభివృద్ధికి ఏ మాత్రం ముందుకు సాగడం లేదన్నారు. 9 సంవత్సరాల పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊభిలో చేర్చి రాష్ట్ర ప్రజలను దౌర్భాగ్య స్థితికి తీసుకొచ్చిన ఘనత బీఆర్ఎస్‌కే దక్కిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన 6 గ్యారెంటీ పథకాలను అధికారంలోకి రాగానే అమలు చేస్తామని కసిరెడ్డి హామీ ఇచ్చారు. ఎన్నికల ప్రచారానికి విచ్చేసిన కసిరెడ్డికి గ్రామస్తులు ఎడ్ల బండ్లతో స్వాగతం పలికి యువతులు హారతులతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉద్యమకారులు, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, ఐక్యత ఫౌండేషన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుంకిరెడ్డి రాఘవేంద ర్‌రెడ్డి, మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కిషన్‌రెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ పద్మా రెడ్డి, సుద్దపల్లి సర్పంచ్ వెంకటేశ్వర్లుగౌడ్, టీపీసీసీ సభ్యులు సూదిని రాంరెడ్డి, సర్పంచ్‌లు ఏర్పుల జంగయ్య, లక్ష్మయ్య, కాంగ్రెస్ నాయకులు కొండల్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జగన్, శేఖర్‌గౌడ్, జంగయ్య గౌడ్, యాదయ్యగౌడ్, కొప్పుల శేఖర్‌గౌడ్,చలపతిగౌడ్,అందుగుల రాజు ఉన్నారు.

కారు ఎక్కిన వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు

పూడూరు వ్యవసాయక్షేత్రంలో ఎన్కెపల్లి గ్రామ టిడిపి,బిజెపిలనుండి బిఆర్ఎస్‌పార్టీలో చేరుతున్న కార్యకర్తలను గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి తదితరులు

పూడూరు,నవంబర్ 7, ప్రభాతవార్త :

పూడూరు మండలం పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్,టిడిపి కార్యకర్తలు భారీఎత్తున బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే అభ్యర్థి మహేష్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.మంగళవారం మండల కేంద్రం సమీపంలోని వ్యవసాయక్షేత్రంలో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే సమక్షంలో మండల పరిధిలోని ఎన్కెపల్లి గ్రామ తెలుగుదేశం పార్టీకి చెందిన కిష్టం రవి ఆధ్వర్యంలో అతని అనుచరులు కె మల్లేష్,నరేష్, అంజనేయులు, చిట్టి, లక్ష్మయ్య, కిష్టయ్య, వెంకట్, మహేందర్, శ్రీను,పాండు, రవిచంద్రప్రకాష్, రాజు, బిజెపినుండి శ్యాంకుమార్, నాగరాజు, దయాకర్, వెంకటేష్, శ్రీశైలం, బన్ని, ప్రబాస్, గణేష్, బాలుతో పాటు 200మంది బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పూడూరు గ్రామ సర్పంచ్ నవ్యా నర్సింహ్మారెడ్డి అధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన శ్రీకాంత్‌రెడ్డితోపాటు మరికొందరు నాయకులు బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కొత్తపల్లి గ్రామం కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు సుమారు 20మంది బీఆర్ఎస్ పార్టీలో చేరగా, సోమన్‌గుర్తి గ్రామంనుండి సర్పంచ్ సంధ్యాభాస్కర్‌రెడ్డి, నవాజ్‌రెడ్డి అధ్వర్యంలో 15మంది కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి మల్లేశం,జడ్పీటీసి మేఘమాల ప్రభాకర్‌గుప్తా,పరిగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆజారుద్దీన్,మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ రాజేంద ర్‌రెడ్డి,పిఎసిఎస్ మాజీ చైర్మన్ నర్సింహ్మారెడ్డి,సర్పంచులు బుచ్చన్న యాదవ్, నవ్యానర్సింహ్మారెడ్డి,ఉప సర్పంచ్ రాజేందర్,మండల బిఆర్ఎస్‌పార్టీ సీనియర్ నాయకులు అర్చనారెడ్డి,అజీం,దేవనోనిగూడెం వెంకటయ్య, లక్కం సత్యనారాయణ,అమీర్‌అలీ,వెణుగోపాల్,పలు గ్రామాల ప్రజా ప్రతినిధులు,పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

గిరిజనుల భూములు అక్రమంగా కొనుగోలు,కబ్జాలు చేయటం దారుణం

కేశవరంలో గిరిజన బాధితులు, వారికి మద్దతుగా కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఆందోళన వ్యక్తం చేసిన దృశ్యం

-కేశవరంలో గిరిజన బాధితులకు మద్దతుగా కాంగ్రెస్ నాయకులు ఆందోళన -మంత్రి మల్లారెడ్డి తీరుపై ధ్వజమెత్తిన వైనం -గిరిజన బాధితులకు న్యాయం చేయాలంటూ డిమాండ్

శామీర్‌పేట, నవంబరు 7, ప్రభాతవార్త

కేశవరం గ్రామంలో గిరిజనులకు చెందిన భూములను అక్రమంగా కొనుగోలు చేశారని, కొందరి గిరిజనులను మభ్యపెట్టి,ప్రలోభాలకు గురిచేసి గిరిజనుల భూములు అక్రమంగ మంత్రి మల్లారెడ్డి కొనుగోలు చేసి కబ్జాలు చేశారని, వెంటనే బాధిత గిరిజనులకు న్యాయం జరిగే వరకు గిరిజనులకు అండగ కాంగ్రెస్ పార్టీ ఉండి పోరాడుతుందని స్పష్టం చేస్తూ మూడుచింతలపల్లి మండల వైస్ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు జి.మహేందర్‌రెడ్డిలు ఆరోపించారు. గిరిజనుల భూములను అక్రమంగ కొనుగోలు చేసి కబ్జాలు చేశారని గిరిజన బాధితులతో పాటు వారు ఆరోపించారు. గిరిజనులకు ఆ భూములను తిరిగి ఇచ్చే వరకు కాంగ్రెస్ పార్టీ వారికి అండగ ఉంటుందని వారు స్పష్టం చేశారు. మంగళవారం మూడుచింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామ రెవెన్యూ పరిధిలోని గిరిజనులకు చెందిన భూములను మంత్రి మల్లారెడ్డి అక్రమంగ కొనుగోలు చేయటం, కబ్జాలోకి వెళ్లటంపై గిరిజన బాధితులు, కాంగ్రెస్ నాయకులు న్యాయం చేయాలంటూ పలువురు ఆ భూముల వద్ద, ఆ తరువాత రోడ్డుపద్దకు చేరుకుని ఆందోళన వ్యక్తం చేస్తూ ఆరోపణలు చేశారు. మంగళవారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు గిరిజనులు నిరసగా ప్లేకార్డులు పట్టుకుని ఆందోళన వ్యక్తం చేశారు. మల్లారెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. మా భూములు మాకు కావాలంటూ వారు ఆందోళనకు దిగారు. వీరికి మండల కాంగ్రెస్ నాయకులు, పలువురు పార్టీకి చెందిన ప్రజాప్రతినిధులు వారికి మద్దతు పలికారు. ఈ సందర్భంగ మండల వైస్ఎంపిపి మంద శ్రీనివాస్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బి.నర్సింలుయాదవ్, జిల్లా కాంగ్రెస్ నాయకులు జి.మహేందర్‌రెడ్డిలు మాట్లాడుతూ కేశవరం గ్రామంలోని సర్వేనెంబరు 33,34,35గల వాటిలో సుమారు 47ఎకరాల భూమి ఉందన్నారు. వీటిలో కొన్ని ఎకరాలు ఈ భూములను మంత్రి మల్లారెడ్డి అక్రమంగ మంత్రి ముఖ్య అనుచరుడు గిరిజనులను రాత్రి సమయంలో మండల కార్యాలయంకు తీసుకవచ్చి అక్రమంగ భూములను కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నట్లు వారు ఆరోపించారు. అమాయక గిరిజనులను కొందరిని మోసం చేసి డబ్బులు ఇస్తామని ఆశలు పెట్టి రిజిస్ట్రేషన్ చేసుకుని ఆ తరువాత పట్టించుకోలేదని అన్నారు. ఆ భూములకు దారి లేకపోవటంతో గ్రామకంఠం భూమి కబ్జాలు చేసి రోడ్డు వేయించుకున్నారని వారు ఆరోపించారు. సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ధరణిలో లోపాలను గుర్తించి అక్రమాలకు పాల్పడుతున్నారని వారు విమర్శించారు. భూములు కోల్పోయిన గిరిజనులకు న్యాయం చేసే వరకు పోరాటాలు చేస్తామని అన్నారు.ఆ తరువాత మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద గిరిజన బాధితులు న్యాయం చేయాలంటూ నిరసన వ్యక్తం చేశారని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ జడ్పీటిసి పి.బాలేశ్, ఎంపిటిసి అఖిలేష్‌రెడ్డి, జిల్లా నాయకులు మహేందర్ యాదవ్, మాజీ ఎంపిటిసి ఇర్రి రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచు డి.వెంకటేశ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్‌చారి, పలువురు నాయకులు, బాధిత గిరిజనులు పాల్గొన్నారు.

పేదలకు భూములు, ఇండ్లు పంచిన ఘనత కాంగ్రెస్‌దే

-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మామిడి సిద్ధార్థరెడ్డి

ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

కొత్తూర్, నవంబర్ 7, ప్రభాతవార్త :

తెలంగాణ అమరవీరుల త్యాగాలను తట్టుకోలేకనే తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ అని మామిడి సిద్ధార్థరెడ్డి అన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి సోనియాగాంధీ రుణం తీర్చుకుందామని ప్రజలను కోరారు. కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామంలో మంగళవారం ఇంటింటికి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సిద్ధార్థరెడ్డి మాట్లాడుతూ.... షాద్‌నగర్ గడ్డపై హస్తం గెలుస్తుందని, ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామన్నారు. తెలంగాణలో గరీబోళ్ల బతుకులు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ చేయి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి వీర్లపలి శంకర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఇల్లు లేని పేదలకు ఇల్లు వస్తాయని కుటుంబంలో అర్హులైన వారికి పింఛన్లు వస్తాయని ఇల్లు జాగా ఉండి ఇల్లు కట్టుకోవడానికి 5లక్షల సహాయం చేస్తారన్నారు. ఈకార్యక్రమంలో కొత్తూర్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, షాద్‌నగర్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీకాంత్‌రెడ్డి, గ్రామ అధ్యక్షుగు గోవర్ధన్, సుమన్, గిరి, శేఖర్, జగన్‌రెడ్డి, బోజిరెడ్డి, బాల్‌రాజ్, భాస్కర్, అప్రోజ్, సురేందర్, కృష్ణచారి, రమేష్, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

చించోడ్‌లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం

మహిళలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

షాద్‌నగర్, నవంబర్ 7, (ప్రభాతవార్త) :

ఫరూఖ్‌నగర్ మండలం చించోడ్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మంగళవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌కు మద్దతుగా ఆ పార్టీ నాయకులు గ్రామంలో ఇంటింటికి బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి పథకాలను వివరించారు. అదేవిధంగా మళ్లీ గెలిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ మెనిఫెస్టోలో చూపించిన ప్రతి పథకాన్ని అమలు చేస్తారని వారు వివరించారు. గ్రామాల అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని, ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ప్రతి పల్లెను ఎంతో అభివృద్ధి చేశారని వారు ప్రజలకు తెలియజేశారు. ముఖ్యంగా చించోడ్ గ్రామానికి ఎన్ని నిధులు అందజేశారో, ఎంత అభివృద్ధి చేశారో ప్రజలకు పూర్తి వివరించి వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అంజయ్యయాదవ్‌ను భారీ మెజ

పరిగి ప్రాంత అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యం

-బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి

కుల్కచర్లలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి,నాయకులు

కుల్కచర్ల నవంబర్ 7,ప్రభాతవార్త :

తెలంగాణలో ముఖ్యంగా పరిగి ప్రాంతం మరింత అభివృద్ధి సాధించాలంటే బిఆర్ఎస్ పార్టి అభ్యర్థి కొప్పుల మహేష్‌రెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కుల్కచర్ల మండల అధ్యక్షుడు శేరి రాంరెడ్డి అన్నారు.మంగళవారం కుల్కచర్ల మండల కేంద్రం అంగడిబజార్,కిందిగేరి కాలనీలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఇంటింటికి తిరుగుతూ గ్రామ ప్రజలకు బిఆర్ఎస్ ఇస్తున్న సంక్షేమ పథకాలు,ఎన్నికల తర్వాత ఇవ్వబోయే పథకాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటి అధ్యక్షుడు బృంగి శ్రీశైలం,మాజి అధ్యక్షుడు ఏదుల సత్యయ్య, పర్సపురం నారాయణ,ఏదుల రమేష్,కాంగారి ఆంజనేయులు,లొడ్డ నర్సిములు,నాగని బిచ్చన్న,బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

పరిగి బీఆర్ఎస్ అభ్యర్థి మహేష్ రెడ్డిని గెలిపిద్దాం



చౌడపూర్ నవంబరు7,ప్రభాతవార్త :

మండల పరిధిలోని మందిపాల్ గ్రామంలో పరిగి బిఆర్ఎస్ అభ్యర్థి మహేష్ రెడ్డిని గెలిపించాలని మండల యువ నాయకుడు మఠం రాజశేఖర్,గ్రామ కమిటీ అధ్యక్షుడు కావలి చెన్నయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ...గ్రామాలలో కెసిఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని,కెసిఆర్ అందించే సంక్షేమ పథకాలను ప్రజలు గ్రహించి బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని పరిగి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన కొప్పుల మహేష్ రెడ్డికి మద్దతు ఇచ్చి ఓటు వేయాలని అన్నారు.కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరన్నారు.ప్రచారంలో భాగంగా అధిక సంఖ్యలో మహిళలు,బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే యువతకు ఉద్యోగాలు

-డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి

చౌడాపూర్ నవంబరు7,ప్రభాతవార్త :

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉద్యోగ నియామకాలు చేపడతామని ,రాష్ట్రంలో నిరుద్యోగులు కెసిఆర్ ప్రభుత్వంను వ్యతిరేకిస్తూ ,స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ,పరిగి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి టి.రామ్మోహన్ రెడ్డి అన్నారు.మండల కేంద్రానికి చెందిన యువకులు,బీఆర్ఎస్ పార్టీ నుంచి పలువురు స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.వెంకటేష్ ,బోయిని అంజయ్య,కటికే అశోక్,విఠలాపూర్ ఖాజా,గోపాల్,సజ్జు,శ్రీను,నరేష్,హన్మంత్,గౌరి శంకర్,గుండు బుచ్చయ్య,పార్టీలో చేరారు.మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటయ్య గౌడ్,వెంకట్,ఉమాపతి రెడ్డి,గ్రామ యాదయ్య,మండల బిజెపి యువ నాయకుడు వేణు యాదవ్‌లు కాంగ్రెస్‌లో చేరారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

మాజీ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన నాయకులు

కొడంగల్,నవంబర్ 7ప్రభాతవార్త

మండల పరిధిలోని రుద్రారం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఖాసీం తన అనుచరులతో కలిసి కాంగ్రేస్ పార్టీలో చేరారు.మంగళవారం కొడంగల్ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే గురునాథ్‌రెడ్డి సమక్షంలో ఆయన కాంగ్రేస్ పార్టీలో చేరారు.కాంగ్రేస్ పార్టీ కండువాతో మాజీ ఎమ్మెల్యే ఆయనను పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతు రాష్ట్రంలో ఈ సారి కాంగ్రేస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని, కొడంగల్‌లో కాంగ్రేస్ అభ్యర్థి టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రేస్ నాయకులు సాయిలు,వెంకటయ్యగౌడ్,గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటి ప్రచారంలో ఎమ్మెల్యే తనయుడు

**బొంరాస్‌పేట్,నవంబర్7,ప్రభాతవార్త ఃఃః